Reg. No. 757

అభినవసరస్వతి

యను నొక మాసపత్రిక.

నాగరఖండ స్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రిచేఁ
బ్రచురింపఁబడుచున్నది.

జానపాడు.

సంపుటము 18 { 1926 సం॥ జులై నెల. } సంచిక 4

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు రు 25 0 0 సహాయులకు రు 5 0 0

పోషకులకు రు 10 0 0 చందాదారులకు 3 0 0

Printed at the Chandrika Press, Guntur,
and published at Janapadu by the Editor, Astavadhani
Janapati Pattabhirama Sastry,
author of Nagarakhandam, Swarnakaravyavaharam
etc., etc.

ప్రధానపోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు, హెనికేపల్లి.
౨ శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరి స్వాములవారు, బ్రాహ్మణకోడూరు.
౩ బాకరాజు పరాంకుశరావుదేశాయిగారు. యాదవరం.
౪ రామలింగుగారు-నెల్లుట్లసాపురసంస్థానముల మేనేజరు- నెల్లుట్ల.
౫ శ్రీమద్వేంకటశేషారెడ్డి రామచంద్రారెడ్డి దేశముఖుగార్లు, అల్లాదుర్గసంస్థానము.

పోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు అభినవ విరూపాక్ష పీఠాధిపతులు
౨ ఎనమండ్ర లక్ష్మీనరసింహాముగారు, మర్చెంటు, బెజవాడ.
౩ రాజా వేంకటాద్రిఅప్పారావు, బహదరుగారు, వుయ్యూరుయెస్టేటు.
౪ రాజామంత్రిప్రగడ వేంకటహనుమంతరావు, రాఘవరావుగార్లు, లింగగిరి.
౫ తంగెడ నరసింహారావుగారు, కరణం, మోర్జంపాడు.
౬ శ్రీరామయాంబికా పుస్తకభాండాగారము, లక్ష్మీనర్సాపురము.
౭ లింగాల వేంకటరెడ్డి దేశముఖుగారు, కుందవరము
౮ చారబుడ్డి రత్నారెడ్డిపటేలుగారు, న్యాలపోగుల
౯ లింగాల సీతారామరెడ్డి బండారెడ్డి, దేశముఖుగార్లు- నారాయణపురము
౧౦ టి, లక్ష్మణసింగుగారు, జోనగాం
౧౧ నెల్లుట్ల నరసింహారావుగారు, జోనగాం
౧౨ రంగాచార్యులుగారు, ముక్త్యారు, దేశముఖు, మసీదుపల్లె.
౧౩ టేకులపల్లి కృష్ణారెడ్డిగారు, కేశవాపురము.
౧౪ జాగర్లమూడి కుప్పుస్వామినాయఁడుగారు, కారంచేడు
౧౫ పిశుపాటి వేంకటరాయశర్మగారు, కరవది
౧౬ శ్యామాపంతుల వేంకటేశ్వరరావుగారు, తహశీల్దారు, సిరిసిల్ల.
౧౭ గూడూరి వీరసాంబశివరావు సర్దేశపాండ్యాగారు, మానెకొండూరు
౧౮ తిరుమలనల్లాన్ చక్రవర్తి వరదాచార్యులఅయ్యవార్లంగారు-శాతాపురం
౧౯ కొత్వాలి వేంకటేశ్వరరావుగారు, సంగెం

సహాయులు

౧ వావిళ్ళ వేంకటేశ్వరశాస్త్రిగారు, చెన్నపట్టణము.
౨ బుడంపాటి సుబ్బయ్యగారు, మర్చంట్, కాకినాడ
౩ సంగెం రామారావుగారు, సంగెం
౪ పెద్దిభట్ల వీరయ్యగారు, ప్లీడరు బెజవాడ
౫ నెల్లుట్ల కేశవరావు దేశముఖుగారు, నెల్లుట్ల
౬ రంగావఝల రంగయ్యగారు, నర్సారావుపేట

అభినవసరస్వతి.

సంపుటము ౧౭ | జానపాడు క్షయ సం॥ ఆషాఢమాసము | సంచిక ౪

భక్తసమావేశము.

ఈసారి భక్తసమావేశము బాపట్లతాలూకా చేబ్రోలులో జరిగియుండెను. ఈభక్తసమాజమునకుఁ గార్యదర్శియగు ములుకుట్ల లక్ష్మీనారాయణశాస్త్రిగారు తామే యీసమావేశభారమువహించిరి. శాస్త్రిగారు చాలనుదారులు. అన్నప్రదానమన్న నాయన కత్యంత సంతోషము. అందువలననే యీభక్తసమాజ మేర్పడినరెండుమూఁడు సం॥ లనుండి చీరాలలో రెండుసమావేశములును జేబ్రోలులో నొక సమావేశమును దానే చేయించియుండెను. శాస్త్రిగారి సంకల్పమున కనుగుణముగావారు చందాలు ప్రోగుచేసి యెక్కువశ్రమపడకుండ నెవ్వరో యొకరాసమావేశమున కగువ్యయమును దాము పెట్టుచుందురు. చీరాలసంగతి యేమోకాని చేబ్రోలు సమావేశమునకు శాస్త్రిగారహర్నిశములుఁ గుర్చీనుండి దిగకుండఁగనే యాగ్రామస్థురాలైన యొకకమ్మయామె సమావేశమునకైనఖర్చంతయునిచ్చి కడుఁ గొనియాడఁబడియె.

సంఘసభ్యులు చాలమంది విచ్చేసిరి- హరికథలుఁ గృష్ణలీలా తరంగగానములు నుపన్యాసములుఁ జక్కఁగాజరిగినవి-రాఁబోవు సమావేశమునకుఁ దెనాలితాలూకా పెదరావూరుగ్రామవాస్తవ్యులైన రంగావఝ్ఝుల వెంకటసుబ్బయ్యగా రాహ్వానించిరి. వీరింతకుఁబూర్వము ప్రత్యహముఁ దమయింటికివచ్చు నతిథుల కధికప్రపత్తిమై నన్నప్రదానాదిద్వారమున నాదరించుచుండుటయేకాక పెదరావూరిలో సప్తాహబ్రహ్మసత్రములును గృష్ణాజిల్లా గన్నవరం తాలూకా ఆగిరిపల్లెలో రామయజ్ఞమును నత్యంతశ్లాఘ్యముగా నాచరించియున్న హరిభక్తులు. కనుకనే యీసమావేశము కడుంగడు బాగుగాజరుగుటకు సంశయ ముండదు. అది యాశ్వయుజ బహుళమున నగును.

స్త్రీస్వాతంత్ర్యము.

ఆర్యులారా !

ప్రపంచమునందలి యాస్తికమతము లన్నిటియందును సృష్టికర్తయగు నీశ్వరుఁ డొకఁడు గలఁడని వ్రాసియుండిరి-అందు మన వేదములయందలి సృష్టిక్రమములో నీశ్వరప్రకృతు లీసృష్టికిఁ గారణమని వ్రాయఁబడియుండెను-అది స్త్రీపురుష మిథునసృష్టి మొదలగు భేదములతోఁ గల్పభేదములయం దయ్యెననికూడ వ్రాయఁబడియున్నది-అట్లే మహమ్మదీయ క్రైస్తవాదు లాదము మొదలగువారిసృష్టిచేసినట్లు వ్రాసినసంగతికూడ బహుజనవిదితము-అందు మన వేదములు పురుషస్వాతంత్ర్యము వేఱుగను స్త్రీస్వాతంత్ర్యము వేఱుగను జెప్పుచుఁ గొన్ని సమష్టిస్వాతంత్ర్యములుగూడ జెప్పుచున్నవి-కన్న సంతానమును సంరక్షించుట పురుషుఁ డింటలేనపుడు తమ యింటికి వచ్చిన యతిథిమున్నగువారిని సత్కరించుట మున్నగునవి స్త్రీకిని ధనార్జనము తత్సంరక్షణము మున్నగునవి పురుషునకును విధివిహితములై యనుభవములోఁగూడ నట్లేయున్నవి-మున్నొకరాజొక ధార్మికుని యన్నదానమును బరీక్షింపఁగోరి కొందఱుయాచకుల రాత్రికాలమున వర్షము జోరునఁ గురియుచుండ నాధార్మికునియింటి కన్నార్థులఁగాఁ బంపెనఁట-ఆగృహస్థుఁడు రాత్రియందు వర్షములో నేమిచేయుదునని పరితపించుచుండ భార్య యెఱింగి భర్తమర్యాద కాపాడుటకై యింటనున్న వస్త్రములుకొన్ని తైలములోముంచి పాకశాలలోని ప్రోయిలందుంచి యగ్నిముట్టించి యయ్యవియే కొన్ని దివ్వెటీలుగా నమర్చి ముహూర్తకాలములో శాకాన్నాదులు వండి యన్నాతురులను భుజింపజేసెనఁట-ఇట్లు భుజించిన యాచకావళి రాజు పద్దకేగి

ఆ॥ "కోటసింగరాజు మాటవాసియె కాని గంగమాంబ చేతఘనత కెక్కె,
గంగమాంబ తాను గయ్యాళియైనచో సింగరాజు కేమిచేయఁగలఁడు?"

అని గృహస్థునిమర్యాదనిల్పిన గృహిణిధర్మమును బొగడిరట-

ఇంకొక చిత్రమును గనుడు ఒకఁడు భార్యను గోపగించికొట్టినచో నామె సుగుణవతియై యూరకున్న మంచిదియె. లేక కోపగించి యింట వంటకము చేయక కన్నబిడ్డకుఁ బాలీయక పరుండినచో నాగృహస్థు స్వహస్తపాకియైనఁ దానును గానిచో పితరులఁ బ్రీతిమిలాఁడియు వంటఁజేయుచిత్తానుదినియో తినకయో భార్యను బ్రతిమాలి యన్నముతినిపించి పిల్లకు స్తన్యమిప్పింపక తప్పదుకదా! ఇట్లు మనధర్మశాస్త్రముల యందును ననుభవములోను గనుంగొనక పాశ్చాత్యవిద్యావ్యామోహితులైన కొందఱు పాశ్చాత్యానుకరణముగా మనధర్మస్వాతంత్ర్యములు సంస్కరింపవలెనని సిద్ధాంత రాద్ధాంతములు చేయుచుండిరి. స్త్రీల కవసరమగు విద్యమాత్ర మభ్యసింపవచ్చునుగాని పాశ్చాత్యులవలె నుద్యోగాభిలాషతో విద్యచదివి రాజకీయోద్యోగములయందుఁ బాల్గొనుటకు మనశాస్త్రము లంగీకరింపవు. పాశ్చాత్యులలో కూడ నాస్క్విత్ మంత్రివంటి స్త్రీస్వాతంత్ర్యవాదులు స్త్రీల కుద్యోగములు సభాసభ్యత్వము మున్నగువాని కధికారముండఁగూడదనియు నట్లు కోరిన తమభార్యాదులనే కారాగారముల కంపఁదలచిరనియుఁ గొంద అంపిరనియు నట్లాటంకపఱుపఁబడిన స్త్రీలలోఁ గొందఱు తమప్రార్థనాపత్రముల నవ్వుట్లనంటించిరి పాముగోళములయందుంచి సభా వేదికల ముందుపడునట్లు వారి పాదిశాబుక కౌశలము చేఁబ్రయోగించిరనియు మనము పత్రికలలోఁ జదివియున్నాము. మన హైందవులలోఁ గొంద ఱతేవలఁ గొన్ని పరిస్థితులనుబట్టి స్త్రీలకు విద్య చెప్పించుట మానినను స్త్రీస్వాతంత్ర్యములు కాపాడుటకై కుశలపక్షిఁ లంకాయాగము నూర్మిళాదేవినిద్రమున్నగునవి పాటలుగా రచించి పురుషులకు వేదముంబోలెఁ గంఠస్థముగా నేర్పుటయు నందు వృద్ధమాతలుమున్నగువారివద్ద బాలికలు నేర్చుకొని నీతియుతలగుటయుఁ గనులారఁ జూచుచున్నారము. నీతిబాహ్యులు విద్యాహీనలయందును విద్యావంతురాండ్రయందును గలరు. ఇట్లే పురుషులయందును గాంచు

చునేయున్నాము-విద్యా భోగకరీయశస్సుఖకరీయను నార్యోక్తిని మఱచి యెందఱుపురుషులువిద్యా వివాదాయధనం మదాయయనునట్లు తమవిద్యాధనములను దుర్వినియోగముచేయుచున్నారో యనుభవైక వేద్యమేకదా !

నేను స్త్రీవిద్య కూడదను తెగలోనివాఁడను గాను. కాని ప్రస్తుత మైసూరుదేశములోజరుగు మిడ్లండుబ్యాంకు కేసులో నొక హిందూదేశపు యువరాజు హరిసింగుగారికిని మిష్టర్ రాబిన్సన్ గారి భార్యకును సంబంధించిన నీతిబాహ్యపు స్త్రీ విద్యాధర్మ స్వాతంత్ర్యాదులుమాత్రము వలదని విన్నవించుచున్నాఁడను. చూచితిరా? మన స్త్రీ లిపుడు తాము కనుబిడ్డలను దాదుల కప్పగించి యుద్యోగాదుల కేగుచు నీశ్వరనిర్మితమయిన పాలిండ్లయందలి యమృతమువంటి క్షీరములను గన్నబిడ్డల కీయక పక్షపాతము చేయుచున్నారే. న్యాయమైక బుద్ధితో విచారింపుఁడు. ఇంక నాశిశువు లెట్లుజీవించుచుండిరనిన నాఁబోసినవాఁడు నీరుఁబోయఁడాయను సామెతగా నేదోవిధముగా జీవించు కాలమున్నచో జీవించుచున్నారు. ఇట్లు మానవపక్షపాతమే కాక సృష్టిలోని యీశ్వరునిపక్షపాతమెందుమీయెదుటఁబెట్టుచున్నాఁడను-స్త్రీపురుషు లిర్వురును సృష్టి కాధార మని తెలిసికొంటిమి. అందు స్త్రీయొక్క జననాంగమందుఁ బురుషుఁడు తన రేతస్సును నిక్షేపింప నయ్యది కలలపేశపిండాదిరూపములొంది శిశురూపమై గర్భమున వృద్ధినొంది భూపతనమగుతఱి నాతల్లి యెన్నికష్టములొందునో యెరి కెఱుక. నహి వంధ్యా విజానాతిగుర్వీం ప్రసవవేదనామన్నట్లు నాతల్లి యట్లు ప్రసవవేదనాభరము నొందుచుండ రేతో నిక్షేపముఁజేసిన తండ్రి విచ్చలవిడిగా భోగలాలసుఁడై సంచరించుట యందఱకు ననుభవైకవిదితమేకదా! పోనిండు. జననాంగముగల స్త్రీ తనవిధిని దానెఱవేర్చినను బోషణాంగములగు పాలిండ్ల గుర్తులు పురుషునకుఁగూడఁ గలవే. అవి యేల వృద్ధినొందవు? వృద్ధినందింపరు? పాలేల చేపునకురావు? ఇది

యంతయు సృష్టికర్తయొక్క పక్షపాతమందమా? లేక మానుష ప్రయత్నలోపమందమా? యోజింపుఁడు. ఇట్లు స్త్రీపురుష భిన్నాధికారములు సృష్టిలోనే కలవని ఋజువుచేయ దలఁచినచోఁ గొన్ని గ్రంథములగునుగాన నింక స్త్రీ స్వాతంత్ర్యమును గూర్చి ప్రత్యేక మొకసారి నా సోదర సోదరీమణులకు విన్నవింపఁదలచినాఁడ. అదెట్లన- హిందూమతానుసారము స్త్రీల కన్నదమ్ములున్నచోఁ బుట్టింట భాగార్హత లేదుకదా! వివాహకాలమందు భర్త యిచ్చిన యాభరణములును బుట్టింటివారిచ్చిన భూధనాశ్వాందోళికాది వస్తువులును స్త్రీధనము. ఆమెకు వానియందు స్వాతంత్ర్యముగలదు.

కొందఱుస్త్రీలకు భ్రాతలు లేకుంటను గారణాంతరములచేతను బుట్టింటివారున్నను వారి యాస్తి సంక్రమింపఁగలదుకాని భర్తయొక్కయాస్తిలో జీవనార్థముగాక యితర మేమియు సంక్రమింపదు. అంతయుఁ బురుషునియధీనమందే యుండును. అతఁడు బాగుచేసినను బాడుచేసినను స్త్రీ యూరక చూచుచుండవలసినదేకదా! కొన్ని సందర్భములలో స్త్రీ తల్లిదండ్రులు పూర్వాచారప్రకార మల్లునకుఁ గట్నములిచ్చినను నిప్పటి పద్ధతిని వరశుల్క మిచ్చినను నాధనము గూడఁ బురుషునధీనమే కాని స్త్రీకేమాత్రము స్వాతంత్ర్యము లేదుకదా! నవనాగరికులము సంఘసంస్కర్తలము నని విఱ్ఱవీఁగు నిప్పటివార లా స్త్రీ బియేయల్టి ప్యాసయినందునఁ బ్రథమోపాధ్యాయపదవినొందినదనియు నీస్త్రీ బియేబియల్ ప్యాసయి న్యాయాధిపతిస్థాన మలంకరించినదనియు సంతసముఁ దెల్పుచు వార్తాపత్రికలు వ్యాసములిచ్చుచుండిరే కాని క్రొత్త క్రొత్త తర్మన్న యున్నట్లు లీపాశ్చాత్యానుకరణమువల్లఁ దరువాత సంఘమునకుఁ గల్గు కీడాలోకించుకయు యోజింపరైరి. అదేమన బ్రాహ్మణు లుద్యోగము తమజన్మహక్కని క్షేత్రాదులమ్మి యున్నతోద్యోగము లాసరించి యెకొలఁదిమంది యో మిద్దెలు మేడలు కట్టి సైకిళ్ళమీఁదను మోటారులమీఁదను స్వారిచే

యుచుండుటచూచి భోగాభిలాషులగు బ్రాహ్మణేతరసోదరులుగూడఁ దమ కాజన్మసుఖదాయకమైన వ్యవసాయమును బల్లెటూరినివాసమును వదలి పట్టణనివాసులై నాగరికులమని తలంచుచుఁ బాశ్చాత్యవిద్య నభ్యసించుటయే కాక భోగపరాయణత్వమంతయును బాశ్చాత్యానుకరణులై యుద్యోగములయందును బోటీగాఁజొచ్చిన యీవిపరీతకాలములోఁ బురుషులకే యుద్యోగములు దొరకనందునఁ గొన్ని వేలుఖర్చుచేసి బియే ప్యాసయినవారు లేయట్రెండరుపదవికో యాసించినప్పు డెంగిలికిలోఁబడి సను గడుపుకొండలేదనుసామెతగా నవియు లభింపక దొరకినకష్టముకుఁ బదేసిమంది యాసించుకొనియుండ స్త్రీలసంగతియిఁకఁ జెప్పవలయునా? స్త్రీలు చిత్రలేఖనము కుట్టుపని యల్లికపని మున్నగు గృహపరిశ్రమలు చేసి ధనముసంపాదించుట యుక్తము. విద్యావతులైన స్త్రీ లేపరిశ్రమ చేసి ధనముసంపాదించిరో లెక్కింపుఁడు. పురుషులైనను మొన్నటి జర్మనీయుద్ధములోఁ బాశ్చాత్యులు పరిశ్రమలకుఁ దీరికలేక సరకులంపనప్పుడొక గుండుసూదినైనను నిర్మింపఁగలిగిరా?

ధనము కోట్లకొలఁది భోగ్యవస్తువులకును గోష్ఠులకును మద్యనిషేవణాదులకును ఖర్చుచేయుచుంటిమె కాని పాశ్చాత్యులవలె మనము విశేషధనవంతులము గాకున్నను నున్నకొలఁదిధనము పేర్లుగా నేర్పాటు చేసి యొకమాత్రములో గర్మాగారముల నేర్పాటు చేయఁగలిగితిమా? పదుగురుకొన్నవాని జేబుచూచినను, ఫౌంటెన్ పేనా యుండకమానదే. అట్టి చిన్నచిన్నకర్మాగారములైనను నిర్మాణము చేయఁజాలకయుండి క్రొ స్త్రీలకు ధనస్వాతంత్ర్యము లేనప్పుడు వారేమిచేయఁగలరో యోచింపుడు. (పురుషులు) పాశ్చాత్యానుకరణముగాఁ దమకున్న శిరోజములను గొరిగించుట మున్నగు వివిధరూపములనొందించుటమాత్రము నేర్చికొనిరి. అట్లే స్త్రీలును జాకెట్లుమున్నగు పాశ్చాత్యానుకరణములో నర్పి ధనవ్యయాదికములనకే పురుషులకు సాయపడుచుండిరి కాని ధనసంపాదనకై పూర్వపు గృహపరిశ్రమ లేమైన నేర్చిరా? అనుభవములోఁ గను

గోనుఁడు. పూర్వము మాతల్లిగారివంటి యువతీమణులు కొండవీటిసీమ (గుంటూరుజిల్లా) కలంకారవ్రాయమైన దారము చేపట్టి రోజునకు రెండుగంటలయినను నూలువడుకుచుండెడివారలు. ఇపుడన్ననో ముప్పుందు పట్టణవాసినులగు స్త్రీలు పాశ్చాత్యనాగరికతానుసారము వస్త్రాద్యలంకారములలో ధనవ్యయాధికులగుటయేగాక పాలిచ్చి బిడ్డలఁ బెంచునలవాటుకూడ మాని బిడ్డలఁగను యంత్రములుగా మాత్రము...పయోగించుచుండ మా పల్లెటూరిస్త్రీలు మ(వారిని)జూచి బిడ్డలకుఁ బాలిచ్చుట యొక(కొఱమాలిన)యాచారముగాఁదలఁచుచుండిరి. ...ప్రస్తుతపు హిందూస్త్రీల పాలిండ్లు నామమాత్ర(ధారులై) అన్యదేశపుపాలబుడ్ల(సాదృశ్య)మునే కోరుచుండెను. ఇయ్యది ప్రస్తుతనాగరికత కనుకూలముగు స్త్రీల యుపన్యాసాదులకు నుతింతసాయపడుచుండెను. అట్లు కానిచో బిడ్డ తగులాటమై యుపన్యాసము రసాభాసము గుదుగదా! సోదరసోదరీమణులారా! ఇట్లు పెంచివ్రాయుట స్త్రీలయందన(హెచ్చుతచేతను) స్త్రీవిద్యాస్వాతంత్ర్యములయం దభిమానశూన్యతచేతను నని తలంపకుఁడు.

మీరుకుఁ పూర్వపుహిందూస్త్రీలవలె ధర్మస్వాతంత్ర్యాదులు వలసినచో సహధర్మిణీచర్యా గృహ్యసూత్రముల ననుసరించుట స్త్రీలును సుమతిశతకములోని "కులకాంతతోడ నెన్నడుఁ గలహింపకు, వట్టితప్పు ఘటియింపకుమీ, కలకంఠకంట కన్నీరొలికిన సిరి యింట నుండనొల్లదు సుమతీ" యను నీతిననుసరించుట పురుషులును నేర్చినచో దేశ మచిరకాలములో సౌఖ్యాభివృద్ధుల నొందఁగలదు-అటులఁగాక స్త్రీలకుఁ బురుషులకుంబోలె స్వాతంత్ర్యముగావలెనన్నచోఁ బాశ్చాత్యానుకరణములగు పునర్వివాహ రజస్వలావివాహ జాత్యంతర వివాహముల ...శాసనములఁ జేయఁగోరుటకంటె మున్ముందార్థిక స్వాతంత్ర్యమునకై...యున్నదమ్ములతోపాటు మహమ్మదీయు(లకుంబోలెఁ)బుట్టినింటివారిమాస్తిలో నర్ధభాగమైనను లభించుటకు శాసనమొకటి నిర్మింపుఁడని ప్రభుత్వమువారిని(శాసన) నిర్మాణసభలోని

సభ్యులద్వారమునఁబ్రార్థించి కృతకృత్యులుగండు-అప్పుడుకాని స్త్రీస్వాతంత్ర్య మిప్పటినాగరికతకంతకు సహకారి కానేరదు-...శ్లో॥ యస్యాస్తి విత్తం సనరః కులీన స్సపండిత స్సశ్రుతవాన్ గుణజ్ఞః। సఏవవక్తా సచదర్శనీయ స్సర్వేగుణాః కాంచనమాశ్రయంతి॥ అని మున్నొకకవివచించిన ఏజాతిగాని పురుషుఁడేగాని స్త్రీగాని ధనములేక లెక్కలోనికిరా నేరమి యుండదటే యనుభవమేకదా! అట్టిధనస్వాతంత్ర్య మున్నచో ధర్మార్థకామములు కరతలామలకములు కాకపోవు-అట్లుచేయక శుష్కప్రియములు శూన్యహస్తము లన్నట్లు స్త్రీల కార్థికస్వాతంత్ర్యము లొసంగక రజస్వలావివాహ స్వయంవరాదులకు...చట్టములునిర్మింపఁజేసితిరేని ధర్మార్థకామములు తలక్రిందులై కామార్థధర్మములుగా మాఱి దేశానర్థకమగునని ముమ్మాటికినమ్ముఁడు-ఎపుడు ధర్మార్థకామములు తలక్రిందులగునో (యపుడు)...స్త్రీ జాత్యంతరజుఁడైనను నర్థవంతుని బరిణయమాడఁగోరును-అర్థవంతుఁడుగాకున్నను "కన్యా వరయతేరూప"మన్నట్లు కామమోహిత జాత్యంతరజుఁడగు రూపవంతుని బరిణయమాడఁగోరును...బ్రాహ్మణి సరోజిని గోవిందరాజునాయుని మఱియొకబ్రాహ్మణి యరండేలుదొరను వివాహ మాడినట్లగును-అయ్యది యుక్తమేయని కొందఱందురేమో-నాయుఁడు చౌదరి రెడ్డి మున్నగు బ్రాహ్మణేతరసోదరులు తమసోదరీపుత్రికాదులను జాకలి మంగలి మున్నగు నధమజాతిపురుషులకుఁగాని యట్టి చాకలిమున్నగువారి పుత్రికాదులను మన పంచమసోదరులకుఁగాని యిచ్చుట కంగీకరింతురా? ఏదీ యొకని (ముందఱికి) రమ్మనుఁడు- పైని వ్రాసిన యల్పబుద్ధులన్నియు సంఘమును నడిపింపవలసిన బ్రాహ్మణులకేపుట్టినవి-అవియే యుక్తమని బ్రాహ్మణేతరులు పక్కతాళములు వేయుచున్నారు కాని యనుభవములోఁ జేయువారరుదు-కాన "వినాశ కాలే విపరీతబుద్ధి" యనునట్లు సంఘానర్థదాయకములగు పాశ్చాత్యానుకరణములుమాని దేశాభివృద్ధికరములగు పారిశ్రామికాభివృద్ధులకొఱకుఁ బనిచేయుఁడని కోరు(చున్నవాఁడ.)

ప్రొట్టికలుపాడి
మండ చినవెంకయ్య.

కుంతిభోజున కాయన యడుగంగాఁ బుత్రికగా నిచ్చెను- ఆమె బాల్య యౌవనసంధిని దమయింట సంవత్సరము నివసించిన దుర్వాసునకు మనఃప్రీతికరముగా సేవచేసెను. ఆమహర్షి యామెసేవకు సంతోషించి నీవుచేసిన సేవకు నేను సంతోషించితిని గాన మనుష్యులకు దుర్లభములగు వరముల నడుగు మిచ్చెదననెను. అంతటఁ గుంతి, అరణ్య॥ అధ్యాయము 304 శ్లో॥ కృతాని మమ సర్వాణి యస్యా మే వేద విత్తమ। త్వం ప్రసన్నః పితా చైవ కృతం విప్ర వరైర్మమ॥ వేదవిదుఁడవగునీవును మాతండ్రియు నేను దయతోఁ జేసిన సేవకు సంతోషించితిరి. నా కిదియే చాలును. నాకు వరములతోఁ బనిలేదనెను. అప్పుడు దుర్వాసుఁడు శ్లో॥ యది నేచ్ఛసి మత్త స్త్వం వరం భద్రే శుచిస్మితే। ఇమం మంత్రం గృహాణ త్వ మాహ్వానాయ దివౌకసాం॥ యం యం దేవం త్వ మేతేన మంత్రే ణావాహయిష్యసి। తేన తేన వశే భద్రే స్థాతవ్యం తే భవిష్యతి॥ అకామో వా సకామో వా స సమేష్యతి తే వశం। విబుధో మంత్రసంశాన్తో భవే ద్భృత్య ఇవాత్మనః॥ నీకు వర మవసరము లేనియెడల నేను మంత్రము నిచ్చెద గ్రహింపుము- ఆమంత్రముతో నేదేవుని బిల్చినను నాయన నీకు భృత్యునివలె వశుఁడగు ననిపలికెను, శ్లో॥ న శశాక ద్వితీయం సా ప్రత్యాఖ్యాతు మనిందితా। తం వై ద్విజాతి ప్రవరం తదా శాపభయా న్నృప॥ శపించునను భయముచే నీమంత్రముతో నాకుఁ బనిలేదని కుంతి యనలేకపోయెను-అపు డాయనమంత్రము నుపదేశించెను. అనంతరము బాల్యచాపలముచే నామె సూర్యుని బిలువఁగా సూర్యుఁడు మానవ రూపముతో సాక్షాత్కరించెను- సూర్యుఁడు కుంతిని నాతోఁ గలియుమని కోరఁగా నేను కన్యను, పితృపరతంత్రురాలను, మంత్రపరీక్షార్థము నిన్నుఁ బిలిచితిని, నాయపరాధము క్షమించి వెళ్ళుమని వేఁడెను. అంతట నాసూర్యుఁడు నీకుఁ గన్యాత్వభంగము లేనట్లు వరమొసం

గెద. నీ వంగీకరింపవేని నిన్నును నీ కుపదేశ మొసంగిన గురువును శపించెద ననెను. అప్పు డామె భయపడి యియ్యకొనెను. కర్ణుఁడు జన్మించెను-కన్యాత్వభంగము లేకుండునట్లు సూర్యుఁడు వర మొసంగెను. ఆదిపర్వము- అధ్యాయము III శ్లో॥ తతో వీర స్సమభవ త్సర్వశస్త్రభృతాం వరః । ఆముక్తకవచ శ్శ్రీమా న్దేవగర్భశ్రియాన్వితః॥ ప్రాదాచ్చ తస్యై కన్యాత్వం పున స్స పరమద్యుతిః । దత్వాచ తపతాం శ్రేష్ఠో దివ మాచక్రమే తతః ॥ ఈశ్లోకములలో సహజకవచకుండలములుగల కర్ణుఁడు గలిగెననియుఁ గుంతికిఁ గన్యాత్వవర మీయఁబడెననియుఁ జెప్పఁబడినది. తత్కాలమున సద్యోగర్భమునఁ గలిగెననుపదమీశ్లోకములలో లేదు. కాని స్థూలదృష్టితోఁ జూచిన నటులే తోఁచును. అయిన నరణ్యపర్వమున, శ్లో॥ ధారయామాస సుశ్రోణి నచైనాం బుబుధే జనః । తతః కాలేన సా కన్యా సుషువే వరవర్ణినీ ॥ ఇత్యాది స్ఫుటవచనములంబట్టి దశమమాసముననే కర్ణుని గనెనని నిర్ణయింపవలసియున్నది. ఇట్టి పరస్పరవిరోధములు ప్రమాణముగు గ్రంథమున గనుపించినప్పుడు నిస్సందిగ్ధవచనముచే సందిగ్ధవచనమును నిర్ణయించుట మీమాంసాశాస్త్రసిద్ధము. దేవతాప్రసాదమునఁ గన్యాత్వమునందిన కుంతి స్వయంవరమునఁ బాండురాజును వరించెను. పాండుమహారాజు కొంతకాలమునకు మృగశాపముచే స్త్రీసంగవిముఖుఁ డాయెను. అప్పుడు పాండురాజు విరక్తుఁడై నేను సన్యసించెదను, మీరు హాస్తినపురమునకు వెళ్ళుఁడని కుంతీ మాద్రిలతో ననెను. అప్పు డాపతివ్రతామతల్లికలు నీవు వానప్రస్థుఁడవై యుండుము; మేము కామసుఖముల నొల్లము. నీసేవఁ జేయుచుందుము. అటుల నీవంగీకరింపవేని మేమిరువురమిపుడే ప్రాణత్యాగముచేసెద మని చెప్పిరి. ఆదిపర్వము। అధ్యాయము 129 శ్లో॥ ప్రణిధా యేంద్రియగ్రామం భర్తృలోకపరాయణే। త్యక్త్వా కామసుఖే హ్యావాం తప్స్యావో విపులం తపః । యది చావాం

మహాప్రాజ్ఞ త్యజ్యసి త్వం విశాంపతే। అద్యైవాహం ప్రహాస్యామో
జీవితం నాత్ర సంశయః ॥ ఈ శ్లోకము లీయర్థమును జెప్పెను. కామ
సుఖముల విడనాడి భర్తతోఁగూడ నరణ్యవాసశ్రమ కోర్చినకుంతీ
మాద్రులు రాజ్యసుఖము వదలి భర్తతో నరణ్యవాసమున కేగిన
సీతాదేవికంటెఁ దక్కువపతివ్రత లనుట భావ్యము కాదు. అనంతరము
పాండురాజు తనకు మృగశాపమువలన సంతానజననార్హత లేనం
దున నోకుంతీ! నీవు నా యాజ్ఞచే బ్రాహ్మణునివలన సంతానము
గనుమని యాజ్ఞ యిచ్చెను. ఆదిపర్వము - అధ్యాయము ౧౨౦ శ్లో॥
తథా త్వమపి కల్యాణి! బ్రాహ్మణా త్తపసాధికాత్। మన్నియోగా
ద్యత క్షిప్ర మపత్యోత్పాదనంప్రతి ॥ అనుశ్లోక మీయర్థమును జెప్పె
ను. అపుడు కుంతి, శ్లో॥ న మా మర్హసి ధర్మజ్ఞ! వక్తు మేవం
కథంచన। ధర్మపత్నీ మభిరతాం త్వయి రాజీవలోచనే॥ సర్వధర్మ
ముల గుఱుతెఱింగిన నీవు నీయందనురక్తిగలధర్మపత్నినిగూర్చి యిట్టి
కార్యము విధించుట యుక్తము కాదని యామె నిషేధించెను. అపుడు,
శ్లో॥ భర్త్రా భార్యాం రాజపుత్రి! ధర్మ్యంవాఽ ధర్మ్యమేవవా। య
ద్బ్రూయా త్త త్తథా కార్య మితి వేదవిదో విదుః॥ విశేషతః పుత్ర
గృద్ధీహీనః ప్రజననా దహం! యథాహ మనవద్యాంగి! పుత్రదర్శన
లాలసః। తథా రక్తాంగుళీయుతః పద్మపత్రనిభ శ్శుభే। ప్రసాదార్థం
మయా తేఽయం శిర స్యభ్యుద్యతోఽంజలిః। మన్నియోగాత్సుకేశాం
తే ద్విజాతే స్తపసాధికాత్। పుత్రా న్గుణసమాయుక్తా నుత్పాద
యితు మర్హసి॥ భర్త భార్యనుగూర్చి ధర్మ్యమైనను అధర్మ్యమైనను
ఎట్టికార్యమును విధించినను ఆకార్యమును భార్య చేసితీరవలెను.
ఇది వేదవిహితము. నేను సంతానార్థిని. శాపగ్రస్తుఁడను. నిన్ను
నమస్కారపూర్వకముగాఁ బ్రార్థించుచున్నాను. నానియోగమున
బ్రాహ్మణునివలన నీవు గుణాధికులగు పుత్రులఁ గనుమని పాండురాజు

వేఁడెను. ఇట్టి యవశ్యకర్తవ్యమగు భర్త్రాజ్ఞ నామె యుల్లంఘింపలేకపో యెను. అపుడు తనకు దుర్వాసునివలన లభించినమంత్రముల సంగతిని జెప్పి నే నేదేవతనాహ్వానముచేయవలెనో నీవే చెప్పుమని భర్తనడిగెను. అపుడు శ్లో॥ అద్యైవ త్వం వరారోహే ప్రయతస్వ యథావిధి। ధర్మమావాహయ శుభే సహి లోకేషు పుణ్యభాక్॥ యమధర్మ రాజను సంతానార్థ మాహ్వానముచేయుము. అతఁడు పుణ్యాత్ముఁడని చెప్పెను. అపుడు యమానుగ్రహమువలన ధర్మరాజు జన్మించెను. భీమార్జునుల జన్మమును గూర్చియు ఇటులే భర్త్రాభ్యనుజ్ఞ గలదు. గ్రంథవిస్తరభీతిచే వదలితిమి. పాండవజన్మకాలమున బుష్పవృష్టి దేవ దుందుభినిర్ఘోషాద్యద్భుతములు జరిగెను. ఈవిధమున బాల్యమున సూర్యునిగూడఁ గామించక శాపభీతిచే సూర్యునితోఁ గలసినను వర ముచేఁ గన్యాత్వము సంపాదించి పాండురాజును బెండ్లియాడి యతఁడు యను శాపవశమున విరక్తుఁడైనప్పుడు తాను సకలభోగములం ద్యజించి అనుల్లంఘనీయమగు భర్త్రాజ్ఞవలనఁ బాండవసంతతిని సంపాదించెను. కుంతీ దేవిని అమెరికా నాగరికులగు దేశములలోని స్వేచ్ఛావిహారిణులతోఁ బోల్చి తూలనాడుట కేవలాన్యాయము. ఆదిపర్వము అధ్యాయము ౧౨౩ శ్లో॥ సమృద్ధయశసం కుంతీ సుషావ ప్రవరం సుతం। జాత మాత్రే సుతే తస్మిన్ వాగువాచాశరీరిణీ॥ ఏష ధర్మభృతాం శ్రేష్ఠో భవిష్యతి నరోత్తమః। యుధిష్ఠిర ఇతి ఖ్యాతః పాండోః ప్రథమజ స్సుతః॥ భవితా ప్రథితో రాజా త్రిషు లోకేషు విశ్రుతః॥ ధర్మ జుని జన్మకాలమున నశరీరవాణి యీకుమారుఁడు ధార్మికశ్రేష్ఠుఁడును లోకత్రయవిఖ్యాతుఁడును నగునని పలికెను. భీముఁడు సర్వలోకము లందును బలాధికుఁడగునని పలికెను. అర్జునుని జన్మకాలమున నశరీర వాణి యర్జునుఁడు మహాపరాక్రమశాలియై లోకోత్తరములగు కార్య ములఁ జేయునని పలికెను. దేవదుందుభినిర్ఘోషములు పుష్పవృష్టి మొద

బుట్టుకెట్టులో యట్టులే గిట్టుటయును
నొయ్యనొయ్యన ఘటియించుచుండుఁగాని
మృతసుతుం బిత గాంచఁడు కృతయుగమున,
నేమనంగల దోసురస్వామి! యింక॥

ఉ॥ కారు పిశాచముల్స్మృతిని గాంచినయట్టిరు, వ్యాధిపీడితుల్
గారుసజీవితుల్, యమునగారము గాంచరు, వేదపూర్వసం
చారము సేయుచున్ ద్విజులు శాస్త్రములెల్లఁబఠించి వ్యాఖ్యలన్
గూరిచి బ్రహ్మనిష్ఠులయి కుంభిని గోవిదులై చరింత్రుహా! 889

సీ॥ క్షత్రియుల్భక్తి నొక్కఁసి తన్మత లేకుఁ
గాఁగనొనరించి యతనియాజ్ఞను ధరిత్రి
ననుభవింతురు ధర్మమార్గానుయాయు
లగుచు సతతంబు వృత్రాసురానుహారణ! 890

క॥ ఊరవ్యులు క్రయవిక్రియ
గోరక్షణకృషిముఖాత్మకులసముచిత క
ర్మారంభకారులగుచును
దారుందురు కృతయుగమున దైత్యధ్వంసీ! 891

ఆ॥ విను ప్రధానమైన విప్రుల శుశ్రూష
మాని యించుకంత యేని యితర
మాచరింపఁజూడ రవరజు ల్పురుహూత!
కరము శ్రద్ధఁ గృతయుగంబులోన, 892

క॥ ఉదయింపఁడు సంకరుఁడపు,
నుదయింపం డంత్యజుండు, [illegible]
నుదయింపం డపవిత్రుఁడు,
సోదర శేశ్వర! [illegible] 893

తే॥ యాజనయాజన దాన ప్రశాంతి నియమ
తీర్థసేవాదులన్నియుం ద్రిదశరాజ!
జనులు నిష్కాములగుచునే సలుపుచుండు
రాదియుగమున బ్రహ్మర్షిణాశియమున, 894

వ॥ సర్వలోకసుఖావహంబును బుణ్యంబును నగు నాకృతయుగంబు కడచన్నయనంతరంబున ద్వితీయంబగు త్రేతాయుగంబు సంప్రాప్తించెడి, నయ్యది పండ్రెండులక్షల తొంబదియాఱువేల ౧౨౯౬౦౦౦ వర్షంబులు ప్రవర్తించెడు, నందు భగవంతుండును జగన్నాథుండును నగు గరుడధ్వజుండు శ్వేతద్వీపాశ్రియుండై రక్తవర్ణంబున విరాజిలుచుండు, త్రిపాదంబై ధర్మంబును నేకపాదంబై పాపకంబును నయ్యెడం గానంబడియెడు, నైకపాదంబగు తత్పాపకంబుచేతనే వర్ణంబుల కితరేతర స్పర్థ యంకురించు, నంత ఫలాభికాంక్షులయి తే జనులు తీర్థయాత్రాదికంబు లాచరింప మొదలిడుదు, రట్లు వ్రతనియమాదులన్నియుం ద్రిదివహేతుకంబులై యుండుటయు 895

తే॥ కామమున మోహముదయించుఁ గలుగు దాన
దోహ మది చేయ నగుఁ బ్రజ కిలితమము,
ఘోర పాద్యేకవింశతి రౌద్రనరక
ములను సంసిద్ధపఱచు యముండు నపుడు, 896

తే॥ కర్మముల కనుకూలఫలాగతిని జనులు
గాంచుచుందురు తన్నారకంబు లింద్ర!
కొందఱే తెంచి స్వర్గంబునందయుంద్రు,
కొంతమందికి మోక్షంబుగూడ దొరకు, 897

ఉ॥ ఉత్తమమధ్యమాధమత నంద్రుజను త్రివిధంబుగానుదా,
నుత్తమమధ్యమాధమత నుండును జీవులు నుత్తెలగుత్తై,
[illegible]
బాహ్యబలప్రభావముగ నత్తఱివర్తిలు నింద్ర! యాగతిన్, 898

చం॥ జరుపుదురూరుజుల్ కృషిని శ్రేష్ఠలి గున్నచు సన్నలిఘ్నమై,
బెరిగిఫలించు సస్యములు, పీరినినోయుదు రేడువారముల్,

తరులు సకాలమందునను దప్పక పర్ణవిరాజితంబులై
విరులు ఫలంబు లిచ్చుచును వేడుకసేయు జనాళికెంతయున్ , 899

తే॥ స్వర్గమునుగోరి బ్రాహ్మణుల్ క్షత్రియులుఁ బ
రస్పరస్పర్ధఁ బెక్కధ్వరములు చేతుఁ
రాచరింతురూర్ధ్వగతికిఁగా నఖిలజనులు
తీర్థయాత్రాంహతివ్రతాదికము లెల్ల, 900

తే॥ వేయియేడులమీఁదట విబుధరాజ!
జవ్వనముగల్గుఁ ద్రేతలో జనములకును,
షట్సహస్రాబ్దములమీఁద సంభవించు
వార్ధకావస్థ క్రమముగా వారలకును, 901

వ॥ మఱియు నయ్యుగంబున యోనిసంసర్గంబునుండి రజకుండును జర్మకారుండును బురుడుండును నటుండును గైవర్తుండును మేదుండును భిల్లుండును జండాలుండును లోనుగాఁగల నిందితు లసంఖ్యాకులై యుద్భవింతు"రని చెప్పుటయు నయ్యింద్రుండు 902

కం॥ "వీరలయందఱయుదయం
బేరీతిగ నయ్యెనయ్య, యిదియంతయు నాం
గీరస! యున్నదియున్న
ట్లారూఢంజెప్పు" మనుడు నతఁడిట్లనియెన్ , 903

సీ॥ బ్రాహ్మణస్త్రీయందఁ బ్రభవించు సూతుండు
క్షత్రియపురుష సంసర్గమునను,
బ్రాహ్మణస్త్రీయందఁ బ్రభవించు రజకుండు
సూతరేతః ప్రపాతమునను,
బ్రాహ్మణస్త్రీయందఁ బ్రభవించుఁ జర్మకా
ర్త్రధమునఁ [illegible] రజకుని యభనమునను,

బ్రాహ్మణస్త్రీయందఁ బ్రభవించునట్టుఁడును
జన్మకృత్సాంగత్యకర్మమునను,
గీ॥ నగ్నిజాతిదైనయంగన హీనులం
దగిలి పడయు నిట్టితనుభవులను,
జెట్టు చెడెడివాఁడు పుట్టకయుండునే
శుక్కమూతిపిందె లోకమొగిని, 904

వ॥ మఱియును,

సీ॥ కనుడు దద్బ్రాహ్మణవనితయే మాగధు
వైశ్యుతోనగు రహోవర్తనమునఁ,
బడయుఁ దద్బ్రాహ్మణభామయే బురుడుని
మాగధసాంగత్యమహిమవలనఁ,
గాంచుఁ దద్బ్రాహ్మణకాంతయే కైవర్తు
బురుడునితోడనొ పొందువలన,
నొదవుఁ దద్బ్రాహ్మణయువతికే మేదుండు
కైవర్తుకూటమి గలుగుకతన,
ఆ॥ భిల్లుఁడవరజునకు భిల్లుచేఁ జండాలుఁ
డవ్వధూటియందఁ యవతరించు
బ్రాహ్మణియ సృజించుఁ బలుజాతు లీరీతి
బ్రాహ్మణాదికులను బ్రహ్మవోలె, 906

తే॥ తెలిపినాఁడనీకుఁ ద్రేతాయుగస్థితి
యున్నదున్నయట్టు లో బిడౌజ !
యాలకింపుమింక నత్యంతమగు శ్రద్ధ
ద్వాపరంబుస్థితిని దగవచింతు, 907

వ॥ తద్యుగపరిమాణం బెనిమిదిలక్షల యరువదినాలుగు వేల ౮౬౪౦౦౦ హాయనంబు, లందు గరుడధ్వజుం డెరుపుమీఱిన వసపు

వర్ణంబుతోఁ బావనించెదుఁ, బుణ్యపాపంబులు రెండును బాదద్వయంబు
నం బ్రవర్తించెడిని, మఱియును 908

ఉ॥ అప్పుడు నూఱుహాయనములోపయి జవ్వనమంకురించెడిన్,
ముప్పరుదెంచుఁ బంచశతముల్ తరుణత్వము దాల్చుచుండఁటన్,
దప్పియుఁ దప్ప కాఁడునుడి తథ్య మతథ్యము నొక్కమాదిరిగా
నొప్పిచరింతు రెల్లరును నోసురనాయక ! ద్వాపరంబునన్, 909

తే॥ పంచహస్తప్రమాణమై పరఁగుజనము
కొండఱికినందు మూరెఁడు కొదయునుండు,
నాతిరూపులు మఱియును నాత్యరూపు
లగుచు నొకరీతి వర్తింతురట్టివారు, 910

సీ॥ విస్పష్టములుగాక వినవచ్చుచుండెడుఁ
బశుపక్షిమృగముల భాషణములు,
నాతిపుష్పఫలంబులై తనర్చుచునుండు
వీరుద్విజంబును వృక్షములును,
వ్యవసాయికులచే వసుధ నుప్తంబుగా
సస్యంబులన్నియుఁ జక్కనొలచు,
వలసినరీతిగా వర్షించు జలదముల్,
ఫలియించు సకలౌషధులును ధరణి,
గీ॥ శాస్త్రమును జ్ఞానమునుగూడ సన్నగిలును,
దాన మఖతీర్థసేవాది ధర్మములకుఁ
ఫలము భావానురూపమై పరిభవమందు
ద్వాపరంబున నదితినందనవరేణ్య ! 911

ఆ॥ కన్నవిన్నభంగిగా నీకుఁజెప్పితి
ద్వాపరంబుభంగి దైత్యదమన !

యవహితుండవగుచు నాలింపు వచియింతుఁ
గరము రౌద్రమైన కలివిధంబు, 913

వ॥ సాధులోకవివర్జితంబును నైకపాదధర్మంబును న్త్రిపాద పాపంబును నగు నక్కలియుగంబు నాలుగులక్షల ముప్పదిరెండు వేల ౪౩౨౦౦౦ సంవత్సరంబులు వ్యవహృతంబయ్యెడు, నందు జనార్దనుండు కృష్ణవర్ణుండై విరాజిల్లుఁ, బూర్వార్థంబు గతించుటయు ననశిష్టంబంతయు నఘమయంబయగు, మఱియును

ఆ॥ వినరు తండ్రిమాట వెంగలులై కొమా,
ళ్ళన్నమాట తమ్ము లాలకింప,
రధిపుమాట భృత్యు లాకర్ణనము సేయ,
రకట కలియుగంబునం దదేమొ, 914

ఆ॥ వినదు మగనిమాట యనయమై పెండ్లాము,
నత్తమాట కోడలాలకింప,
దట్లు వినక వారలందఱు నొండొరుల్
తగవులాడుచుంద్రు తథ్యముగను, 915

కం॥ పదునాఱేడుల వయసున
ముదుకలకుం బోలె నెరయ మొదలిడు శిరముల్,
పదిరెండు వత్సరములక
మదవతులకు గర్భమొదవు మరుదధినాథా! 916

కం॥ నరులకు శతవత్సరములు
పరమాయువు తద్యుగమున బలిదైత్యరిపూ!
తరువులు నురగంబులు నా
కరణిని శతవత్సరముల కాలము బ్రతుకున్, 917

తే॥ ముప్పదియు రెండు హాయనమ్ములు ధరిత్రి
నండజంబులు జీవించుచుండఁగలవు,

రాసభంబులు నుష్ట్రింబు లోసురేశ!
బ్రికుకు నిరువదినాల్గుసంవత్సరములు, 918

కం॥ మేఁకలకుం బరమాయువు
పాకారిపు దైత్యదమన! పదియారేఁడుల్,
కాకియు గ్రద్దయు మఱియును
ఘూకము జరజీవులగుచుఁ గుంభిని మెలఁగున్, 919

కం॥ శునకములకు ద్వాదశహా
యనములు పరమాయువగును నక్కలకియుగమం
దున, నిరువదియైదేఁడులు
మను నితరపశువ్రజంబు మఱుదీశానా॥ 920

ఉ॥ ముండులతోఁడఁ బత్రిఫలపుష్పపరిప్లుతి గృధ్రిముఖ్యసీ
చాండజమండమండితములయ్యెసి యూకుములోదు వృక్షముల్,
పండితశూన్యమాచు భువి పాపపరాయణులై నయుట్టి పా
మండుల యెల్లెడంగలిగి చాల ససహ్యముగాఁగ నుండెడిన్, 921

సీ॥ ధర్మ మధర్మంబుదాఁడికిం బడలేక
యటఁపిస్థలంబులం దడఁగియుండు,
సత్య మసత్యంబుచాడ్పునఁ బుడమిలో
జనరంజకముగాక తనుతగాంచుఁ,
బండితు ల్పామరపరిహాసపాత్రత
[illegible]
[illegible]
మానముదప్రిపహించి మనగఁజూతు,
గీ॥ రంగనాథసులై పోదు రఖిలపురుషు,
లధిపులాత్మీయభృత్యుల కగ్గమగుదు,

రవనిపాలురు చోరుల నాశ్రయింతు,
రింద్ర! కలియుగవైభవం బేమనందు, 922

సీ॥ ధర్మతత్పరతమైఁ దగఁజరించెడివారి
కొకనాటికిని క్షేమముండఁబోదు,
పరమశాంతాత్ములై పరఁగుచుండినవారి
కసమర్థతాఖ్యాతి వ్యాప్తమగును,
జపముం దపంబును సలుపఁజూచెడివారి
కవమానములు వెంటనంటితిరుగు,
దేహాత్మభేదంబు దెలియఁగల్గినవారి
కుండదుమర్యాద యొక్కయింత,
పరహితంబుకొఱకుఁ బర్యటించెడివార
లాదరింపఁబడక యుందురెల్ల,
రగు యథార్థవాది యఖిలలోకవిరోధి,
కలిమహాత్త్వ మేమిగలదు చెప్ప! 923

తే॥ ఆధియును వ్యాధియును బీడ యన్వహంబుఁ
బిలిచినం బల్కుచుండును గలియుగమున,
సాధుజనముల కత్యంతబాధకములు
నాఁగనుండెడినవి దివౌకసులార! 924

కం॥ అల్పాయుష్మంతంబుగ
నల్పంబగుజనము వర్ణసంకరమునఁ, గా
తెల్పఁబడును వృథాదప్పి యా
నల్పాయువులైనవార లగుదురు వ్యక్తుల్, 926

చం॥ కురియవు యుక్తకాలమునఁగూడ సువృష్టిని వారివాహముల్,
కురియ నెచూరు, కర్షకులు కోరినతీరునఁ బైర్వపింప, దో,